ఆంధ్రభూమి వివిధ వాఙ్మయ సంపుటి

ఆదివారం 23-5-1965

కథాగాన ప్రకాశిక

[శ్రీ పాతూరి మధుసూదన రావుగారు ఆదిభట్ల నారాయణాచార్యనుపుణికిపుచ్చుకున్న సుప్రసిద్ధ కథాగాన నిపాతులే కాక విద్వాంసుడూ కవీ, వాగ్గేయకారులుకూడా పై శీర్షికతో ఆంధ్ర రచించిన 19 అధ్యాయాల అమూల్యగ్రంథాన్ని ధారావాహికంగా యీ వారం నుండి ప్రచురిస్తున్నాము.

—ఎడిటర్]

శ్రీమాన్వేష మహాదేశో భారతో
యత సంస్కృతిః
లోకారాధ్యా మరప్రీతి కరణ్యాది
తం మహః

(1) సంస్కృతి

భద్రం కర్ణేభిః శృణుయామ లోక శుభంకరమైన వాక్కును విందుము
(యజుర్వే 25-21,
వ్యస్తి పంథామను చరేమ
ఋక్ 5-51-15)

కళ్యాణకరమగు మార్గము వెనుకరించి చరింతుము

-వంమాసించంతు మరుతం సంపూషా
వంబృహస్పతిః
వంమాయయగ్నిః సించంతు
(పజయా చరతేన చ"
(అథర్వ పైప్పలాద 6-18

మరుద్గణము సూర్యుడు బృహస్పతి ఈ యగ్నియు నన్ను సంతానముచేతను. ధనము చేతను తడుపుదురుగాక! నన్ను ఆయుష్మంతుని చేయుదురుగాక!

జహాచ దవదీదధ సత్యమ్తు
తవదీదావేదీన్యహాశ్రి విస్టిః
భూతేషు భూతేషు విచింత్య ధీరాః
ప్రేత్యాస్మాల్లోకాదమృతా భవంతి
(కేనోపనిషత్ 2-5)

ఈ శరీరమున్నపుడే సత్యమును గుర్తించినచో శుభమున్నది! ఈలోకమునందే గుర్తించకచో మిక్కిలి నష్టము కలుగును! బుద్ధిమంతులు ప్రతి ప్రాణియందును సత్యమున్నట్లు తెలిసికొని ఈ లోకము నుండి ప్రయాణ మైనప్పుడు మరణములేని వారగు చున్నారు!

సంస్కృతి యనునది మానవ సమాజము యొక్క పవిత్రాచారమను అర్థము స్థూలముగా గ్రహింప గలము. శీతోష్ణ పరిస్థితులను బట్టి భిన్న దేశము లందు ఆచారములు భిన్నములుగా ఉన్నను సుఖము శాంతి అభ్యుదయము అనుకొన్నెడలో మాత్రము భిన్నత్వము గాని వ్యతిరేకముగాని యుండదు ఈ కొన్నియు అంతట నుండునవే కాని ఒక దేశము నుండి మరొక దేశమున లేక పోవుట యనునది లేదు. తపస్సర్వులు మంచి గంధపు పూత పర్వతవాసేపీత మెనను జ్వరితునకు అనిష్టమై నట్లు ఒకరికి ఇష్టమగు పని మరొకరికి ఇష్టము కాక పోవచ్చు గాని సుఖ శాంతులన ఎవరికి ఇష్టము కలుగకుండును? "కృతి"అనగా పని అని యర్థము. "సంస్కృతి" అను నది గూటిలో పిట్టవలె ఒకరి చేతిలో దాగుకొన్నది కాదు! నీనిమా లొమ్మ లాటకు వెనుక తెల్ల తెఱవలె మానవ జాతి యొక్క అభ్యుదయాచారమునకు అది మూలాధారముగా ఉన్నది. "సంస్కృతి" అను శబ్దములో సం అనియు, కృతియనియు రెండు శబ్దములున్నవి. ఇందు 'సం' అనుదానికి ఉపసర్గ అనిపేరు. కృతి అను శబ్దముతో కలిసి సం+కృతి-సంస్కృతి అగును. ఉపసర్గలన్నియు ధనవంతుని పజ్ఞన లెరు తెలివిగల స్నేహితుల వంటివి. ఉపసర్గ శబ్దముతో జేరి ఆ శబ్దమునకు క్రొత్త యర్థమును కలుగ జేయును. సం+కృతి యన్నపుడు పుట్ట ఆగమమున సంసిక్త అగును పిన్నుల కిన్నే అను ప్రత్యయము చేర్చగా "సంసిక్తి" అను రూపమేర్పడును. మేలుగూర్చు పని అని యర్థము. ఆ పని యెట్లు చేయబడును? అను ప్రశ్న ఉదయించినపుడు "ఆది వారి సంస్కృతి" అనియే సమాధానము. ఇది ఒక వ్యక్తిని గూర్చి చెప్పునపుడు సంస్కారమని యను పదమును సంఘము నుగూర్చి చెప్పునపుడు సంస్కృతి యనియు వ్యవహరింతురు. అనేక వేల సంవత్సరములు నుండి వచ్చును విడిబడని పాంఘికాచారమునకు మూలమైనదిగా సంస్కృతి శబ్దము వాడుకలో నున్నది. కనుకనే

"ప్యాశ్రయ ప్రస్థ ప్రాగుర్యాత్రాపస్థా
పనూనాంతరా
వస్థోజ్జాదకో నిందియో దర్శిత
సంస్కారః" అని నిర్వచన మున్నది

శా:-అశ్రయమైన శరీరము కర్మఫల భోగ సాధనము అది నినకు కలుగుటకు గతజన్మలలో చేసిన కర్మల యొక్క బీజములే కారణము. వాటివలన కలిగిన శరీరముతో మఱల కర్మలుచేసి ప్రారబ్ధముల ననుభవించి ఎంచితాగామి ఫలములు ముందు అనుభవింప బోవునవి కనుక వాటిని అనుభవించుటకు తగిన మరియొక శరీరమును ఒనగూర్చుటలుగును. నియమముగా అటుల కలిగించుట యనునదియే ధర్మము అనబడును. అది నియమమే రూపముగా గలది. కనిపించునది కాదు కనుక అది అదృష్ట నియమము దానికే సంస్కారము అని పేరు.

ఏ మానవుడు తాను సుఖశాంతులను చిరకాలము అనుభవించుటకు అపేక్షించి తగినట్లు చరించునో అతనియందు అట్లాచరించుటకు తగిన సంస్కారములు ఉన్నవని మనము భావించవచ్చును. అట్టి సంస్కారములను గుర్తించి పవరించుటకు వీలుగాఁటు చేయబడిన గ్రంథములే ధర్మశాస్త్రములు. అవి చిరస్థాయి పరిమాణములు. అతీంద్రియములైన ధర్మములను మానవుడు ఊహింపలేని వాటిని కోట్ల సంవత్సరములు గడచినను"ఇంత కన్న చెప్ప తగినది లేదు" అని ప్రపంచమును ప్రళయమును అమూలాగ్రముగ చెప్పినది ఉమ్మనాయము మాత్రమే! వాటి ననుసరించి ఋషులు ధర్మములను ఇనుమిత్థమిదిర్ణయించిరి కనుకనే వేదము అను నామక ప్రమాణములనియు స్మృతులు కూడ పరతః ప్రమాణములనియు పేర్కొన బడినవి. అందు చెప్పబడినవి యెవరాచరించిన అభ్యుదయము పొందుటకేతనేలని సర్వాంగీకృతములై సంస్కృతి సమున్నాదక సారవత్తమై అవాదిగా భారత దేశమునకు శా+



"కళాప్రపూర్ణ"
"పండిత హరిదాసహంస"
పాతూరి
మధుసూదనరావు

[ప్రపంచంలో శాంతిసుఖాభ్యుదయాలు సాధించటానికి ముఖ్యసాధనంగా కథాగానం ఎన్నో రీతులతో ఎన్నో దేశాలలో ప్రకాశిస్తూనే వున్నది.

భారతీయ సంస్కృతికి పునాదిగా ఉన్న అనాది వేదరాశిలో నుండి ఈ కథాగానం సలక్షణంగా బయలుదేరి ప్రజాహృదయ క్షేత్రాలను గంగా స్రవంతివలె ధర్మ బీజ ఫలవంతంగా చేస్తున్నది. నియమము మహిమను కలిగిస్తుంది. వేదకాలము నుండి ఇప్పటిదాకా వున్న సక్రమ పరిణామాలన్నీ కథాగానానికి లక్షణాలైనాయి వాటిని పాఠకులకు అందించడంలో చేయబూనుకున్న కృషి పండిత ప్రకాండుల ఆశీస్సులందుకుని. కళాకారులకు సంప్రదాయములను జ్ఞాపకము చేసి కృతార్థత చెందాలనే మాత్రమే—రచయిత]

రతత్వవిఖ్యాతిని చేకూర్చిన వైనవి. ధర్మశాస్త్రములోక క్షేమము చేకూర్చు ప్రణాళిక లోళమనుటకు

"పర్యేత్ర మఖిలః పంతు పర్యేపంతు
నిరామయాః పర్యే భద్రాణి పశ్యంతు
మాకశ్చిద్దుఃఖ మాప్నుయాత్"

శా: ఈలోకమునఅందరు సుఖముగ ఉందురుగాక అందరు ఆరోగ్యముగ ఉందురుగాక! అందరు శుభము అను పొందుదురుగాక! ఎవ్వరును కష్టమును పొందకూడదు!

ఇది ధర్మశాస్త్ర శాస్త్రార్థము ఈ భావన సంస్కృతి స్వరూపము! ఇట్టి పవిత్ర భావన ఎవ్వరి యందుండునో అతని హృదయము సంస్కృతమైనది. అతని యాచారమునసంస్కృతియున్నది. ఈ భావము కల్గినదే నిజమైన సంస్కృతి కలిగిన దేశము. ఈ యుపదేశమున శాంతిభద్రతలున్నవి. ఈయుపదేశమును వ్యతిరేకించు వారే నిజమగు శత్రువులు. వీరిని జయించి లోకక్షేమమును కూర్చువారే వీరులు.సంస్కృత హృదయులలో విరోధము ఎన్నడు ఉండదు.

సంస్కృతి కనబడునది కాదు. సంస్కృతి సంభవమగు ఆచారము కనిపించును! ఏయాచారములో తనకుగాని ఇతరులకుగాని దుఃఖము కలిగించు ప్రమేయము లుండునో అయాచారములు దురాచారములు. అవి సామ్రాజ్యదలోభ మోహామద మాత్సర్యముల వలన తలెత్తును కనుకనే ఈ గణమును శత్రుగణముగా శాస్త్రములు ఇవి పరిత్యాజ్యములని పల్కినవి.

తన జీవనమునకు మాత్రమేగాక అధిక భోగాభిలాష జనించుట తానము. తనకామమునకు అభ్యంతరము కలిగించు పదార్థములపైన కలుగునట్టి శాంతి వ్యతిరేక మనః ప్రవృత్తి, క్రోధము. భోగాభిలాషతో సంపాదించు కొనిన ద్రవ్యాదికములు వ్యయమగునపేమో యని అంటి పెట్టుకని నిత్యశంకితుడై యుండుట లోభము. ఆత్మీయులను కొనువాని యందరికాని మానునకుండి ఇతర జీవులు ముందు పడుట మోహము. భవిష్యత్తును యోచించక తనను మెచ్చుకొనుచు ఇతరుమను అల్ప దృష్టితో తృణీకరించుట మదము. ఇత రులు ఔన్నత్యమును చూచి తనకన్న మించరాదనుకొని యోర్వలేక విద్వేషించుట మాత్సర్యము.

ఈ యారును తనకును మానవ సమాజమునకు ముప్పు తెచ్చు ఘోర శత్రువులు. వీటిని గుర్తింపనప్పుడే పతన పాతములు. దురాచారములు, యుద్ధములు, ఒకటియనవేల సమాజ శాంతి భంగకర పాశవ మూఢ వృత్తులన్నియు వ్యక్తులయందు పొటమరించి చీడవలె సమాజముల కెగబాకును. సమాజ సుఖశాంతి జనకమగు సంస్కృతిని లనుగా నొవర్చుటయే పరుత్యోద్దేశము. ఈ విషయమున యుద్ధముతో పనిలేదు. ప్రపంచమున సుఖశాంతులను కోరని వారెవరుందురు. బలము ఆయుధముతో కన్న ప్రతి మానవునకు శీలసంపదతో వచ్చును. శీల సంపద కలవారు శాంతిని స్థాపింప గలరు. ప్రజలు వారిని తమ బాధలను పోగొట్టు కొనుటకు కోరుచుందురు. కనుకనే దుష్టశిక్షణము శిష్ట పరిపాలనమును ముఖ్యములుగాదల్చి శాస్త్రములు పరిగణించినవి. ఈ విధానము నందు సమస్త భగవంతుని గుణములూ పొగడుటయు

"పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతాం
ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే"
(భగవద్గీత)

"సుగుణాలార సంపద కలవారిని రక్షించుకును శాంతి భంగకరులగు దుష్టులను హింసించుటకును ధర్మమును స్థాపించుటకును నేను ప్రతి యుగమందును ఉందును" భగవద్వాక్యములు స్మృతి చాటి నిలుకున్నది.

ఇంతేకాదు బలవంతుడే ఈ పని చేయగలడు కనుక భూపాలకున కన్న బలవంతుడు లేనందు కనుక

"నా విష్ణుః పృథివీపతిః"

"విష్ణువుకాని వాడు పృథివీపతికాడు" అనియును ప్రకటించినది. ధర్మమే సంస్కృతి అది కాపాడబడినా స్వేచ్ఛా వ్యాపారము పార్శ్వతికమైన యెడల ప్పార్శ్వ విశాదము ప్రతి మానవ హృదయములో పొదములు నిర్మించుకొనును.

(మిగతా 4వ పేజీలో)

"పశ్చాత్తాపం"

రైలు పెట్టెల్లో రైటు వెళిగాయి. వేణు రెండు చేతులెత్తి మనస్ఫూర్తిగా నమస్కరించాడు. అమాంతం వ్యాప్తి. చూస్తుండగానే నల్లరాశి ప్రపంచాన్ని మింగివేస్తూ ఉంది

చీకటిని చీల్చుకుంటూ ముందుకు పరుగెడుతున్నది రైలు. లైట్లవెలుతురులో రొద్దుప్రక్కనఉన్న పచ్చటివేలు మనకమనగా కనిపిస్తున్నవి. పగలు బండికి వచ్చిఉంటే బాగుండును. దారి పొడుగునా కనువిందుపైన ప్రకృతి దృశ్యాలను చూస్తూవెళ్ళి ఉండవచ్చు అనుకున్నాడు వేణు.

జీవితాల్లోఎదురుదెబ్బలుతిని,ఓడిపోయి బ్రతుకంటే విరక్తి పుట్టినవారి హృదయాల్లో అరకుండా వెలుగుతున్న ఆశా జ్యోతులుగా ఆకాశంలో చుక్కలు గుడ్డిగా మెరుస్తున్నవి. చుట్టూ కమ్ముకున్న నిబిడాంధకారాన్ని కూలాలుగా గుచ్చి గుచ్చి చీలుస్తూ.

పైర్లనించివస్తే చల్లనిగాలి ఫెన్నవల్ల వేడెక్కిన వెచ్చనిగాలి చల్లబరుస్తూ దేహానికి, మనసుకూ ఆహ్లాదాన్ని

ఎస్. ఎన్ నాయకర్

ఇస్తుంటే ఇంకా ఎనిమిది గంటలు కాకుండానే నిద్రపట్టేటట్లున్నది వేణుకు.

పరిశీలించినా నే దూరంగా ఉన్న చేలలో ఆకాశం నుంచి రాలిపడిన నక్షత్రాలలాగా మిణుగురులు మెరుస్తున్నయ్. రైలు వదిలే పొగలోంచి గాలిలోనికి ఎగసే నిప్పురవ్వలుకూడా మిణుగురులను తలపిస్తున్నవి. కాని అవి శాశ్వాతికములు. కొంచెం సేపట్లో వెలుగును కోల్పోయి జాడతెలీకండా మాయమవుతాయి మానవుడెంతటివిజ్ఞానవంతుడైనా దేవుడికి సమానం కాలేడు అనడానికి నిదర్శనం ఆ మిణుగురులు!

మానవసృష్టి ఏవాటికీ రైవస్సృష్టి కాజాలదు అనుకున్నాడు వేణు.

రైలువేగం హెచ్చించింది. వేణు ఎక్కి ఉన్నది రెండవ తరగతి పెట్టె అందులో అందరూ కలసి పదిమంది కంటే ఎక్కువలేరు.

"ఆ పేకముక్కలు కాస్త తీయండి రా, టైం పాసవడంలేదు" అన్నాడు ఒకాయన, అందరూ- ఒక మూలగా ఒదిగి తనకి ప్రపంచంతో సంబంధం లేదన్నట్లు కూర్చున్న-వేణువైపు చూశారు "ఏమండీ, మీరూరండి కాసేపు తమాషాగా ఆడుకుందాం" ఒకతను వేణూను పిలిచాడు.

వేణూ నవ్వాడు. అది వేలవంగా ఉంది. అతని గుండెలో ఇంతవరకూ మరుగుపడి ఉన్న బడబాగ్ని మరలా రగిలిపట్టు అతని మెహంలోని భావాలు తెల్పుతున్నయ్. "నన్ను క్షమించండి వేనుకాను" అన్నాడు వేణు తన అయిష్టం స్పష్టంగా వ్యక్తమయేట్లు.

"మీరు అంతగా ఇష్టం లేకుంటే మిమ్మల్ని మేము బలవంతం చేయము. ఏదో వస్తారేమో అని పిలిచాం" తమ అటలో నిమగ్నులయ్యారు వారు

బాళ్ళ దృష్టిలో ఆకాయితాలు కేవలం రంగు అట్టముక్కలే. అడుతున్న ఆట కాలం వెళ్ళబుచ్చడానికే. కాని ఆకాగితాలు, వేణూ దృష్టిలో....విశాలాలు!-అతను తన జీవితంలో దేన్నయితే తిరిగి పొందలేదో-దానిని ఆ విశాలాలు మూలంగానే పోగొట్టుకున్నాడు!

అతని కన్నులు గతాన్ని వెతుక్కుంటూ శూన్యంలోకి చూశాయి ....

రామయ్య నీలవేణి దంపతులకు వేణూ ఒక్కగానొక్క కొడుకుకావడం వల్ల తల్లిదండ్రుల్లో పెంచారు. ఏ మాత్రం తమ విడ్డ మనుష్యకు జారకలగకుండా-అతని ముఖం వంకర పోకుండా పెంచారు. అడిగిందల్లా కల్పవృక్షంలాగా ఇచ్చి పెంచారు.

వేణూ ఏడెనిమిదేళ్ళ బాలుడుగా ఉన్నప్పుడు అతని తల్లికడుపు పండింది. అతనికి చెల్లెలుపుట్టింది. అందాలబొమ్మ. స్వర్ణ అనే పేరు పెట్టారు. అమ్మవాన్నలు స్వర్ణపైన వేణూకు ఎక్కడ లేని ఇది, చెల్లెలిని చూడకుండా క్షణమైనా ఉండలేడు.

పదేళ్ళ వయస్సులో హైస్కూలులో చేర్పించారు వేణూను. ఇంకా పడవటానికి కూడా సరిగా రాని స్వర్ణను తనతో కూడానే క్లాసుకు పిలుచుకొని పోయేవాడు.

స్వర్ణ ఏమాత్రం చిన్న బుచ్చుకున్నా వేణూ మనసు సహించేదికాదు. స్వర్ణను తోటిపిల్ల లెవరైనా ఏరైనా అన్నారా - ఇహపాళ్ళ చెంపలు వాయించి వదిలిపెట్టే వాడు వేణూ ఆ వయస్సులోనే కూడా స్వర్ణా మాత్రమే ఈ ప్రపంచంలో అన్నా చెల్లెళ్లు అనే భావం ఏర్పడి పోయింది వేణూలో.

వేణూ తండ్రి ఎలిమెంటరీ స్కూలు హెడ్మాష్టరు. ఆ ఊర్లో ఆయనంటే అందరికీ అమిత గౌరవం. ఊరిలో జరిగే ప్రతి చిన్న పనికీ పెద్దపనికీ రామయ్యనలహో తీసుకువెళ్లారు గ్రామస్థులు అతనికి అన్ని విధాలా సహాయపడేవారు

వేణూ ముద్దుగా పెరగటంతోపాటు అమాయికంగాను పెరిగాడు. పరిహాసాళ్ళ ప్రాయం వచ్చేటప్పటికి అతను స్కూలు పైపైలు

స్వర్ణవాన్నదగ్గరే చదువుకొంటున్నది మనుష్యులు కొందరు పరిస్థితుల ప్రభావంవల్ల పాడయిపోతారు. కొందరు సహవాసి దోషంవల్ల చెడిపోతారు. మరి కొందరు వయస్సుకు దాసులై పోయి పప్పులో కాలువేస్తారు అన్నిటికీ తప్పుతోగలిగినవారు బాగుపడతారు.

అందరినోటా బంగారం అనిపించుకుంటూ వచ్చిన వేణూ స్కూలు ఫైనల్ వచ్చేటప్పటికి స్నేహితుల మూలంగా సేమిటి, వయస్సు కారణంగా సేమిటి చెడ్డతనానికి మరలాడు బీడీ సిగరెట్టు పేరెత్తితేనే ఊరుకోరు రామయ్య వేణూ తోటిపాళ్ళతో కలసి సిగరెట కాల్చడం అలవాటు చేసుకున్నాడు డబ్బుఉండి కొనాలిగాని సిగరెట్ తాగితేదానివల్ల చెడు సేమిటి"అంటూ గాలిలోనికి పుడుకుపుడుకుగా పొగ వదిలేవారు స్నేహితులు. వేణూ కూడా నేర్చిస్తానున్నాడు. వేణూ మనిషి పద్దవాడు.

"మా బాస్కెట్ బాల్ టీమ్ ఇ... మన్న ఉంటా. నాగొంతు సు... వేస్తారు" అన్నాడు వేణుకుమా... వేణూ

(మిగతా 6వ పేజీలో)

ప్రఖ్యాత పంజాబీ కవయిత్రి

శ్రీమతి ప్రభజోత్ కౌర్

కవిత్వం ఎంత అందంగా వ్రాయగల్గుతారో, దాన్ని గురించి అంత అందంగా మాట్లాడగలిగేవారు బహు అరుదు కొందరు కవితలతోనే అన్నిసారు; మరికొందరు కవితాన్ని సాధనతో పుట్టించుకుంటారు మొదటి కోవకు చెందిన శ్రీమతి ప్రభజోత్ లే బాయంలోనే కవితామృతాన్ని నిండుగా హృదంతరాల్లో నింపుకొని ఒక్కొక్క బిందువునే రవవన్మణు కురుచి చూపిస్తున్నారు.

ఏమిదేళ్ళు కూడా నిండని బాలికలో ముగ్ధత మూ కత్వమూ మూ రీభవించుకున్నాయి. ఉరకలుపేసే ఉద్వేగం అవధులులేని ఆవేశం, ఉలికిపడ్తున్న కవి తోర్ధ్వతమూ కేడు విఖ్యాత కవయిత్రిగా రూపురేఖలు దిద్దాయి 1957లో

బాసాని సుదర్శన్ రెడ్డి

జన్మించిన ప్రభజోత్ 16వ ఏటనే, తోటి కవితా పంక్తులం సాహితీ వెలుగు చూసినది వాడు సరస్వత్రా ప్రకోపిస్తున్న దేశ క్షోభోద్యమాన్ని ఏ పుష్పించుకుంటలేనే ఆమె కవిత్వం పలువురి దృష్టిని ఆకర్షించింది. ఉత్తే జపూరితమైన కవిత్వాన్ని పాఠకులకు ప్రభజోత్ మొదటి గంధ ప్రచురణ కాళ్ళకు పూలసంకళ్ళు వేసినది ఆమెలో గాంభీర్యాన్ని నింపినది. కవిత్వాన్ని సీరియస్‌గా భావనచేయించినది రచన సాగింపజేసినది. ముగ్ధగా ఉన్నప్పుడు అందరి మాదిరిగానే కాసూ భావ కవిత్వాన్ని వ్రాశానని 36 ఏళ్ళ ప్రభజోత్ కౌర్ ఆ నాటి కవిత్వం ఎంత అందంగా వ్రాయగల్గుతారో, దాన్ని గురించి అంత అందంగా మాట్లాడగలిగేవారు బహు అరుదు కొందరు కవితలతోనే అన్నిసారు; మరికొందరు కవితాన్ని సాధనతో పుట్టించుకుంటారు మొదటి కోవకు చెందిన శ్రీమతి ప్రభజోత్ లే బాయంలోనే కవితామృతాన్ని నిండుగా హృదంతరాల్లో నింపుకొని ఒక్కొక్క బిందువునే రవవన్మణు కురుచి చూపిస్తున్నారు.

ఏమిదేళ్ళు కూడా నిండని బాలికలో ముగ్ధత మూ కత్వమూ మూ రీభవించుకున్నాయి. ఉరకలుపేసే ఉద్వేగం అవధులులేని ఆవేశం, ఉలికిపడ్తున్న కవి తోర్ధ్వతమూ కేడు విఖ్యాత కవయిత్రిగా రూపురేఖలు దిద్దాయి 1957లో

పంజాబీ సాహిత్యంలో రచయిత్రుల సంఖ్య అత్యల్పం. అమృత ప్రీతం ప్రభజోత్ కౌర్ వంటి ఇద్దరు ముగ్గురువిలా, సాహిత్యాన్ని సీరియస్‌గా దర్శించి వాస్తున్నవారులేరు. ఉన్నత విద్య అభ్యసించడంవల్ల నేటి సంస్కృతి రివాజులు విరివే కుటుంబంలో జన్మించడంవల్ల నేమీ, ప్రభజోత్ వంటి సాహసిక యువతులు సాహితీ సృష్టికి పూనుకుంటున్నారు.

సౌందర్యమూ, సౌష్ఠవమూ సమగ్రంగా సంతోభితమయ్యే ప్రయాసమూ స్వచ్ఛమూ సంస్కారి సహితము అయిన పలుకుబడీ; ఎదుటివాళ్ళ గౌరవపురస్సరంగా ఆకర్షించే ఉన్నత వ్యక్తిత్వము గాంభీర్యమూ; లాలిత సహితమైన ఆంగ్ల భాషా వాక్పటిమా; శ్రీమతి ప్రభజోత్ కౌర్ ప్రథమ పరిచయంలో వ్యక్తమవుతాయి కవయిత్రిగా కౌర్ శాన్వించకపోవచ్చు. కవులకు లక్షణాలను'లాక్షణికులు' చెప్పుతారనీ, కవయిత్రులకు చెప్పినట్టు ఆయదు, ఆమె ముఖ వర్చస్సులో ఎంతేజస్సు శాన్విస్తుందో. అంతకు మించి క్షుణ్ణ క్షితమైనపరిశీలనా, కవిత్వాదృష్టి దృగ్గోచరమవుతాయి.

హైదరాబాదులో ఇటీవల జరిగిన అఖిలభారత రచయిత్రుల మహా సమ్మేళనం సందర్భంగా వివిధ భాషల కవయిత్రుల కావ్యగానోత్సవానికి శ్రీమతి ప్రభజోత్ కౌర్ అధ్యక్షత వహించడం ఒకటి; అరగంటపాటు ఆమె కావించిన ప్రసంగం మరోఎత్తు మామూలుగా వ్రాసుకొచ్చి వేదికపై తడబడుతూ చదివే నివేదికలాంటి ప్రసంగంకాదు; ఆశువుగా, తేటతెలంగా మహా ప్రవాహంలా పొంగినట్టి ప్రసంగం పదమ్యలను సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తినది. సహజసిద్ధమైన ఆమె ఆవేశాన్ని సాహసాన్ని చవిచూడడం జరిగింది. విశాల దృక్పథంతో కవిత్వాన్ని దర్శించి మానవత్వపు విలువలను పరిపోషిస్తూ సాంకేతిక యుగలక్షణాన్ని వింతరించుకుంటూ ప్రస్థానం కావించేదే కవిత్వమని కౌర్ నిర్వచించారు.

శ్రీమతి ప్రభజోత్ కౌర్‌ను ఈ రచయిత ఇటీవల కాకతీయంగా కలుసుకోవడం జరిగింది. పది నిమిషాల పాటే ఆమెతో ముచ్చటించడానికి అవకాశం కలిగినప్పటికీ విచిత్రానుభూతి

శ్రీమతి కౌర్

పొందడమూ, కవయత్రిగా కౌర్‌ను దర్శించడమూ జరిగింది. పంజాబ్‌లో మహిళలు ఎక్కువమంది సాహితీ రంగంలో ప్రవేశించడంలేదు. కారణ మేమిటో తెలుసుకోవాలన్న ఉత్సుకతతో శ్రీమతి ప్రభజోత్‌ను అడుగగా ఆమె ముఖవర్చస్సుపై విషాదరేఖ పొటమరించినట్లు కనిపించింది

"ఎవరినీ నిందించడం నా ఉద్దేశ్యం కాదు కానీ పంజాబ్‌లో పురుషులతో పాటు స్త్రీలు సమానంగా తరుగలేదు. కలిసి మెలిసి కార్యరంగంలో కాలూనవలేదు. స్త్రీలు ముందుకు రావడానికి ప్రోత్సాహకరమైన వాతావరణం సంఘంలో లేదు కాలం గడుస్తున్నకొద్దీ పరిస్థితులు కూడా మారకపోవు త్వరలోనే ఎక్కువమంది రచనా రంగంలోనికి రాగలరని ఆశిస్తాను అని ప్రభజోత్ చెప్పారు.

ఇతర రాష్ట్రాలలో మాదిరిగా పంజాబ్‌లో పెక్కు సాహితీ సంస్థలు లేవనీ పురుషుల ప్రాబల్యంవల్లనే సాహితీ పోటీలో స్త్రీల రచనలకు బహుమతులు రావడంలేదనీ, పోటీ నిర్ణేతల సంఘంలో స్త్రీలు కూడా తగు ప్రాతినిధ్యం లేకపోతే తప్పకుండా పోక్షపాతముంటుందనీ శ్రీమతి కౌర్ అంటారు ఇంతవరకు పంజాబ్‌లో ఇద్దరు రచయిత్రులు-అమృత ప్రీతం, ప్రభజోత్‌కౌరు మాత్రమే ప్రభుత్వం బహుమతులతో సన్మానించినది.

పంజాబ్ సాహిత్యం గురించి చెప్పుతూ, జిజ్ఞాసాత్మకమైన నూత్న ధోరణులూ, ప్రయోగాలూ 1956 నుండి పంజాబ్ సాహిత్యంలో వస్తున్నాయనీ ఆధునిక సాహిత్యపు వయస్సు 40 సంవత్సరాలేనని ఆమె అన్నారు కాకా నుండి యువకవులు పంజాబ్‌లో ప్రయోగాలు కానిస్తున్నారనీ పలువురి కవితలో అయోమయం, అస్పష్టత కనిపిస్తున్నదనీ, కౌర్ చెప్పారు. మనకు పరిపక్వతగానీ, జీవితానుభవంగానీ లేకపోవడమే కారణమనీ, ఈస్థితి అన్నభాషల్లోనూ లేకపోలేదనీ ఆమె అన్నారు ఈనాటి సాహిత్యంలో ఆధునిక జీవితం ప్రతిబింబితం కావడం లేదనీ ఊహాజనితమైన రచనలు ఉద్ధృతంగా వస్తున్నాయనీ శ్రీమతి కౌర్ అభిప్రాయం. కాలు కళాత్మక దృష్టితో జీవిత సత్యాలను మరుగుపర్చకుండా కావ్యీకరి

(మిగతా 6వ పేజీలో)

అందమైన కొత్త కానుక

ట్విన్ టస్కర్

వస్త్రాల పరంపరలో
మరొక అంశం....



మీరు ఇంతకాలంగా ఎదురుచూస్తున్న సరికొత్త గుర్తు ఇదే-

ట్విన్ టస్కర్
పాప్లిన్

చక్కగా తయారు చేయబడినది. న్యాయమైన ధర. నిండుగా, మెండుగా కనిపిస్తుంది. చిరకాలం మన మధ్యన మెసలుతుంది. ఎన్ని పుటకలు పడినా ట్విన్ టస్కర్ పాప్లిన్ లోని నైపుణ్యమూ, నాజూకుతనమూ తగ్గవు.

ట్విన్ టస్కర్‌ను గుర్తుంచుకోండి — అంతటి సరసమైన ధరలకు, ఇంతటి వాణ్యత కల మరేవస్త్రాలూ లభించవు.

ట్విన్ టస్కర్ పాప్లిన్ రెండు రకాలలో లభ్యమవుతున్నది

మధురై మిల్స్ కంపెనీ లిమిటెడ్, మధురై
నాణ్యతగల మాటకు ప్రపంచ ప్రసిద్ధి పొందినది.
పేటెంటింగ్ ఏజెంట్లు: ఎ & యస్ హార్వే లిమిటెడ్

హార్వే

ట్విన్ టస్కర్

పాప్లిన్ - డ్రిల్ - కేంబ్రిక్

మధురకు చేరిన హార్వేస్

SHB3/MMC - / TEL

ఈవారం గ్రహబలం

23-5-1965 నుండి 29-5-1965 వరకు

రచన: ది ఇనస్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ, చిక్కడపల్లి మెయిన్ రోడ్, హైదరాబాద్ -20

మేషం

(అశ్విని, భరణి కృత్తిక 1)

ఈవారం యొక్క ఆద్యంతాలలో మీరు తలపెట్టిన కార్యక్రమాలాలన్నీ విఘ్నంగా కొనసాగగలవు. వారమధ్య భాగంలో మీరు పెద్దగా సాధించగలిగినదేమీ ఉండకపోవచ్చు. అయినా మీజీవితం సుఖప్రదంగా ఉన్నతస్థాయికి కొనిపోగలుగుతుందని చెప్పటంలో సందేహం లేదు. వారమధ్య భాగంలో శ్రమించి పనిచేయవలసి యుండటమూ, తన్మూలకంగా మీ ఆరోగ్యంలో కొంతలోపం కలుగటమూ జరగవచ్చు. మీ కుటుంబానికి సంబంధించినవివయాలలో భేదాభిప్రాయాలు కలగటమూ, మీ పిల్లల ఆరోగ్యం సరిగా ఉండకపోవటం గాని వారమధ్యభాగంలోనే సూచింపబడుతున్నవి. అయినా యివేవీ మీ మనశ్శాంతిని తగ్గించేంత బలమైనవిగా ఉండవని నిస్సంశయంగా చెప్పవచ్చును. సర్వసాధారణంగా మీ కుటుంబ వాతావరణం ఆనందదాయకంగానే ఉంటుందని చెప్పవలసి ఉంది. మీవృత్తివ్యాపార ఉద్యోగాలలో తగినంత అభివృద్ధి కనిపిస్తూనే ఉంటుందని చెప్పవచ్చు. వారాంతంలో మీరు ఉన్నత స్థాయిగల వ్యక్తులతో పరిచయాలను ఏర్పాటుచేసుకొనగలరు. స్పెక్యులేషన్ లాభదాయకమే అవుతుంది.

వృషభం

(కృత్తిక 2,3,4. రోహిణి. మృగశిర 1,2)

ఈ వారపు మొదటి సగభాగంలో మంచి ధనాదాయంకలగటమూ, రెండవ సగభాగంలో అధికంగా ధన వ్యయం చేయవలసి యుండటమూ తప్పక పోవచ్చును. మీ వృత్తి, వ్యాపార, ఉద్యోగాలలో కొన్ని చిక్కు పరిస్థితులు ఎదురై మీకు యిబ్బందిని కలిగించేవిగా ఉన్నప్పటికి మీరు మీ ధైర్యచక్కదనంతో సమస్యల నన్నింటిని చక్కగా పరిష్కరించి విజయవంతులుకాగలుగుతారు. నిరంతరం పనిచేయవలసి యుండటమూ, తన్మూలకంగా మీ ఆరోగ్యంలో కొంతలోపం కలుగటమూ జరగవచ్చు. మీ కుటుంబానికి సంబంధించినవివయాలలో భేదాభిప్రాయాలు కలగటమూ, మీ పిల్లల ఆరోగ్యం సరిగా ఉండకపోవటం గాని వారమధ్యభాగంలోనే సూచింపబడుతున్నవి. అయినా యివేవీ మీ మనశ్శాంతిని తగ్గించేంత బలమైనవిగా ఉండవని నిస్సంశయంగా చెప్పవచ్చును. సర్వసాధారణంగా మీ కుటుంబ వాతావరణం ఆనందదాయకంగానే ఉంటుందని చెప్పవలసి ఉంది. మీవృత్తివ్యాపార ఉద్యోగాలలో తగినంత అభివృద్ధి కనిపిస్తూనే ఉంటుందని చెప్పవచ్చును. వారాంతంలో మీరు ఉన్నత స్థాయిగల వ్యక్తులతో పరిచయాలను ఏర్పాటుచేసుకొనగలరు. స్పెక్యులేషన్ లాభదాయకమే అవుతుంది.

వృషభం

(కృత్తిక 2,3,4. రోహిణి. మృగశిర 1,2)

ఈ వారపు మొదటి సగభాగంలో మంచి ధనాదాయంకలగటమూ, రెండవ సగభాగంలో అధికంగా ధన వ్యయం చేయవలసి యుండటమూ తప్పక పోవచ్చును. మీ వృత్తి, వ్యాపార, ఉద్యోగాలలో కొన్ని చిక్కు పరిస్థితులు ఎదురై మీకు యిబ్బందిని కలిగించేవిగా ఉన్నప్పటికి మీరు మీ ధైర్యచక్కదనంతో సమస్యల నన్నింటిని చక్కగా పరిష్కరించి విజయవంతులుకాగలుగుతారు. నిరంతరం పనిచేయవలసి యుండటమూ, తన్మూలకంగా మీ ఆరోగ్యంలో కొంతలోపం కలుగటమూ జరగవచ్చు. మీ కుటుంబానికి సంబంధించినవివయాలలో భేదాభిప్రాయాలు కలగటమూ, మీ పిల్లల ఆరోగ్యం సరిగా ఉండకపోవటం గాని వారమధ్యభాగంలోనే సూచింపబడుతున్నవి. అయినా యివేవీ మీ మనశ్శాంతిని తగ్గించేంత బలమైనవిగా ఉండవని నిస్సంశయంగా చెప్పవచ్చును. సర్వసాధారణంగా మీ కుటుంబ వాతావరణం ఆనందదాయకంగానే ఉంటుందని చెప్పవలసి ఉంది. మీవృత్తివ్యాపార ఉద్యోగాలలో తగినంత అభివృద్ధి కనిపిస్తూనే ఉంటుందని చెప్పవచ్చును. వారాంతంలో మీరు ఉన్నత స్థాయిగల వ్యక్తులతో పరిచయాలను ఏర్పాటుచేసుకొనగలరు. స్పెక్యులేషన్ లాభదాయకమే అవుతుంది.

మిథునం

(మృగశిర 3 4 అర్ధ) పునర్వసు 1,2,3)

మీ కుటుంబానికి సంబంధించిన విషయాలలో సామాన్యమైన సంతృప్తి మాత్రమే లభిస్తుంది. ఈ వారంయొక్క ఆద్యంతాలలో మీరు మీ ఆరోగ్యం విషయంలోనూ మీ పిల్లల ఆరోగ్యం విషయంలోనూ తగినంత శ్రద్ధవహించాల్సి ఉంటుంది. ఈ వారంలో మీ బంధుమిత్రులనుండి సహాయ సహకారాలను ఆశించిలాభం ఉండదు. ఖర్చులు తప్పనిసరిగా ఉండటంవల్ల ధనాదాయానికి విశ్వసనీయమైన అవకాశాలు ఉండకపోవటంచేత మీరి వారంలో ఆర్థికంగా యిబ్బందిపడవలసిన అవసరంకలుగవచ్చు. వారమధ్య భాగంలో ఏదోరీతిగా మీకవసరమైన డబ్బును సంపాదించుకొనటము మీరు తలపెట్టిన కార్యక్రమాలాలలో విఘ్నంకలగకుండా జాగ్రత్తపడటమూ జరుగగలదు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలకు సంబంధించిన కొన్ని చిక్కు పరిస్థితులు మీ మనస్సును అప్పుడప్పుడు చికాకుపరచుతూనే ఉంటాయి. కోర్టు విషయాలవల్ల స్పెక్యులేషన్వల్ల యీ వారంలో తగినంత ప్రయోజనం కనుపించదు. మీరు మాట్లాడే ప్రతిమాటలోనూ, మీరు తలపెట్టిన ప్రతిపనిలోనూ జాగరూకతవహించటం అవసరం. మొదటి రెండు రోజులలో ఎవ్వరితోనూ తగాదాలకు దిగకుండా తప్పుకొని తిరిగే ప్రయత్నంచేయటం మంచిది.

కర్కాటకం

(పునర్వసు 4. పుష్యమి. ఆశ్లేష)

కాలం చాలా అనుకూలంగా ఉన్నదనే భావన మీ మనస్సులో దృఢంగా కలుగుతుంది. ఈ వారంలో మీరు తలపెట్టిన ఏ కార్యక్రమమూ విఫలం కాజాలదు. కాని రెండవ సగభాగంలో త్వరితమైన అభివృద్ధి కనుపించకపోవచ్చును. ఈ వారపు ద్వితీయార్ధభాగంలో మీరు అనేక విధాల శుభప్రయోజనాలను పొందటమూ, తన్మూలకంగా మీరు నిండుగా అదృష్టవంతులవే సమ్యకం మీలోకలగటమూ జరుగగలదు వ్యాపారాలలో మన్నవారికి, స్పెక్యులేషన్లో అభిరుచిగల వారికి, ఈ వారంలో మంచి ధనలాభాలు కలుగగల సావకాశంఉంది ఉద్యోగాలూ, వృత్తులూ ఉన్నతస్థాయిగల వ్యక్తుల మెప్పులను పొందగలవు. ఈ రాశికి సంబంధించిన ఉద్యోగస్థులు ఉన్నతాధికారులు సంపాదించుకొనే సావకాశం లేకపోలేదు. ఇంతవరకూ ఏ ఉద్యోగంలోను స్థిరపడని వారికి యిది అనుకూలకాలం అని చెప్పవచ్చును. కొర్టు విషయాలు మీకు విజయాన్ని కూర్చిపెట్టగలవు. మీరి వారంలో మీ కుటుంబ వాతావరణాన్ని ఎంతో ఆహ్లాదకరమైనదిగా చేసుకొనగలుగుతారు. మీ వల్ల పరోపకారం పొందిన వారు మీకు కృతజ్ఞులై మీ మనస్సుకు శాంతినీ ఆనందాన్ని కూర్చి పెట్టగలరు.

సింహం

(మఘ, పుబ్బ ఉత్తర 1)

ఈ వారాంతంనుండి మీ ఆర్థికపరిస్థితి చాలా మెరుగవుతుందని చెప్పవచ్చును. మీ వృత్తి వ్యాపార, ఉద్యోగాలు త్వరితగతిని పురోగమిస్తూ ఉంటాయి. మీకు ఎదురైన సమస్యల నన్నింటినిధాటిచక్కదనంతో పరిష్కరించి ఆర్థికంగాకూడా లాభాలను పొందగలుగుతారు. కోర్టు విషయాలలోనూ, స్పెక్యులేషన్ లోనూ యీ వారంలో సామాన్య విజయం మాత్రమే లభిస్తుంది. పార్థ్యమైనంత వరకూ ధన వ్యయాన్ని తగ్గించి భవిష్యత్తవసరాల కోసం ధనాన్ని నిలువ చేసుకొనవ యత్నించటం చాలా అవసరం జీవితంలో అభివృద్ధి అనేది ఉండదేమో అని యింతకాలమూ మీలో కలుగుతూ వచ్చిన భీతి యిప్పటికైన అదృశ్యమై పోగలదు. ఉన్నతస్థాయిగల వ్యక్తులతో పరిచయాలు సంపాదించుకోగలిగితే మీరుకూడా సమాజంలో ఉన్నత స్థాయిని సాధించటానికి యత్నించగలరు. ఈ వారంలో మీ కుటుంబానికి సంబంధించినంతవరకూ బాధ్యతలు ఎక్కువగానే ఉంటాయని చెప్పవలసిఉంది. మీరిచిన విలాసాలకు మీ కుటుంబ మందలి వ్యక్తులు సరిగా పాటించక పోవటంవలన మీకు అప్పుడప్పుడు వారిపై కోపం కలగటంకూడా తప్పకపోవచ్చును. ఏది ఎలా ఉన్నా ఈ వారపు ఆద్యంతభాగాలు మీ మనస్సుకు శాంతినీ ఆనందాన్నీ ప్రసాదించగలవిగా ఉంటాయి.

కన్య

(ఉత్తర 2 3 4 హస్త చిత్త 1 2)

ఈ వారమంతా మీ కుటుంబ వాతావరణం మీ కెంతో హాయిని కూర్చేదిగా ఉంటుందనటంలో సందేహం లేదు. వేదాంత విజ్ఞానాన్ని పొందించటంలోనూ సాహిత్య గోష్ఠులలోపాలొనటంలోనూ మీకు ప్రత్యేకమైన ఆసక్తి కలుగగల వీలున్నది మీ మంచితనానికి సేవాపరాయణతకూ ముగ్ధులై ప్రజలు మిమ్మల్ని అనేక విధాల కొనియాడగల సావకాశాలు లేకపోలేదు ఈ వారంలో మీరు తలపెట్టిన ఏ కార్యక్రమమూ విఘ్నంకాదని చెప్పవచ్చును మీ ఆరోగ్యం సంతృప్తికరంగా ఉండటంచేత మీ కన్నవిధాలా ఆనందంలభిస్తుంది మీ ఆర్థిక పరిస్థితి యీ వారంలో మీ కెంతో సంతృప్తినీయగలదిగా ఉంటుంది మీ కుటుంబోపయోగం నిమిత్తంగాని వ్యాపార నిమిత్తంగాని కొన్ని విలువైన వస్తువులను యీ వారంలో కొనుగోలుచేయటం జరుగవచ్చును మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు త్వరితగతిని పురోగమిస్తుంటాయి స్పెక్యులేషన్ లోనూ కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ మీకు విజయమే లభించగలదు మీ ఆర్థిక పరిస్థితి బాగుండటం వల్ల విలాసంతలో మీరు మీ వన్నిహితులైన వారికి కొంత ధన సహాయం చేయటంకూడా జరుగగలదు కవులూ కళాకారులూ ప్రజాజీవితంయొక్క మన్ననకు పాత్రులు కాగలుగుతారు

తుల

(చిత్త 3 4 స్వాతి విశాఖ 1 2 3)

ఈవారంలోని మొదటి రెండు రోజులలో మీరెంతో అలసిపోయినట్లుగా కనిపిస్తారు. ఈ సమయంలో మీ మనస్సుకూడా ప్రశాంతిని పొందలేక పోతుంది. కాని మిగిలిన దినాలు కొంతవరకైనా మీకనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తూ మీ మనస్సుకు సంతృప్తిని కలిగించగలుగుతాయి. ఏది ఎలా ఉన్నా మీరు మీ చేతలలోనూ మాటలలోనూ ఎవ్వరినీ ఏ విధంగా నొప్పించకుండా, మీరు బాధపడకుండా ఉండాలని ప్రయత్నించటం అవసరం. ఆర్థిక విషయాలలో సామాన్యమైన సంతృప్తి లభిస్తుంది. ఏదోరీతిగా మీచేతికి డబ్బుఅందుతుండటమూ, మీ కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగటమూ మీరు చూడగలుగుతారు. మీ వృత్తి, వ్యాపార, ఉద్యోగాలలో కొన్ని చిక్కు పరిస్థితులు ఎదురై మీ మనస్సును చికాకు పరచగల సావకాశం ఉంది. కాని అన్ని విషయాలలోనూ అంత్య విజయం మీదేనని మీరు దృఢంగా విశ్వసించవచ్చును. మీ పిల్లల ఆరోగ్యంలో లోపంకలగటమూ, మీకుటుంబ విషయాలలో కొన్ని భేదాభిప్రాయాలు ఏర్పడటమూ తప్పక పోవచ్చును విశ్రాంతిలేకుండా పనిచేయవలసి యుండటంవల్ల మీ ఆనందాన్ని భూతికి కొంతదిగా లోపం కలుగవచ్చును.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ. జ్యేష్ఠ)

మీ కుటుంబ వాతావరణం ఈ వారంలో సర్వవిధాలా మిమ్మల్ని ప్రోత్సహించేదిగానే ఉంటుందని చెప్పవచ్చును. మీకు అలసిన కళలలోనూ, సారస్వతులలోనూ ఆసక్తి మీ మనస్సును ఊర్ధ్వలోకాలకు కొనిపోవటం జరుగగల వీలున్నది. శాస్త్ర సంబంధమైన చర్చలలోనూ, వేదాంత విషయాలలోనూ మీకెక్కువ ఆసక్తి చూపగలుగుతారు. మీ బంధుమిత్రులూ, మీకుటుంబ మందలి వ్యక్తులూ మీరు తలపెట్టిన కార్యక్రమాలాలన్నింటిలోనూ మీకు తోడ్పడుతూ మీలో ఆనందోత్సాహాలను నింపగలుగుతారు. ఈ వారపు మొదటి సగభాగంలో మీ వృత్తి వ్యాపార, ఉద్యోగాలు ప్రత్యేకమైన అభివృద్ధిని సూచించక పోయినా రెండవ సగభాగంలో త్వరితమైన పురోగతి కనబడుతుంది. ఆర్థికసంబంధమైన విషయాలను గురించి మీకేవిధమైన యిబ్బందిఉండదనే చెప్పాల్సి ఉంది. వారాంతంలో అధికమైన ముఖాలలో మీకు ధన లాభం కలుగగల సూచనలు కనబడుతున్నాయి కోర్టు విషయాలలోనూ, స్పెక్యులేషన్ లోనూ సామాన్య విజయం మాత్రమే లభిస్తుంది. మీ ఆరోగ్యంలోపం కలుగకుండా ముందు జాగ్రత్తలు తీసుకొనటం ఎంతయినా అవసరం.

ధనుస్సు

(మూల పూర్వా షాఢ ఉత్తరాషాఢ 1)

మీ ఆర్థిక విషయాలలో ప్రత్యేకమైన అభివృద్ధి ఏదీ ఈ వారంలో సూచింపబడటం లేదు. ప్రత్యేకమైన రీతిగా ధనాదాయం ఉండగలదని ఊహించే సావకాశం ఉండదు. కానికి లోటు తప్పనివసరమైన ఖర్చులు వెంట వెంటనే ఎదురవుతుంటాయి మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలకు సంబంధించిన విషయాలలో విజయమూ అభివృద్ధినీకల్గియే అవకాశమే అయినా ఈ వారంలో కొన్ని చిక్కు పరిస్థితులను మీరు ఎదుర్కొనక తప్పదనే చెప్పాల్సి ఉంది. ఏ విషయంలోనూ తగాదాలకు దిగకుండానూ స్పెక్యులేషన్ వైపు మనస్సును పోనీయకుండానూ జాగ్రత్తపడటం అవసరం. ఈ వారంలోని మొదటి రెండురోజులూ చివరిరోజూ మాత్రమే మీరు తలపెట్టిన కార్యక్రమాలాలలో విజయాన్ని సాధించిపెట్ట గలుగుతాయి కాకచక్కదనంతో పరిస్థితులను ఎదుర్కొనగలిగితే ఏవిషయంలోనూ యిబ్బంది పడవలసిన అవసరం ఉండదు. మీ బంధుమిత్రులూ, మీకుటుంబంలోనివ్యక్తులూ తమకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రయత్నిస్తూ మీ విషయంలో ఎక్కువ శ్రద్ధచూపలేకపోతారు అందువల్ల కుటుంబ వాతావరణం సామాన్యమైన సౌఖ్యాన్ని మాత్రమే మీకందించగలదిగా ఉంటుంది మీ ఆరోగ్యం విషయంలో ముందు జాగ్రత్తలు అవసరమే కాగలవు.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 శ్రవణం. ధనిష్ఠ 1,2)

మీరొక కవిగాని, కళాకారుడుగాని అయిఉన్నట్లయితే ప్రజాబాహుళ్యం యొక్క మెప్పులు మీ వరం కాగలవు మీ బంధుమిత్రులూ, మీకుటుంబమందలి వ్యక్తులూ మీరు తలపెట్టిన కార్యక్రమాలాలన్నింటిలోనూ మీకు తమ సహాయ సహకారాలను అందజేస్తూ మీ మనస్సుకు ఆనందాన్ని అందించగలుగుతారు. ఆర్థిక సంబంధమైన విషయాలలో మీకే విధమైన యిబ్బందులు కలుగవనే విశ్వసించగలుగుతాయి. స్పెక్యులేషన్ ద్వారానూ మీకీ వారపు మధ్యభాగంలో అధికమైన ధన లాభాలు కలుగగల సావకాశం ఉంది. ఉద్యోగాలూ, వృత్తులూ ఉన్నతులైన వ్యక్తుల ఆదరణను పొందగలుగుతాయి కోర్టుకు సంబంధించిన విషయాలలో మీకే జయం కలుగుతుంది. వార మధ్యభాగంలో మీకనేక విధాల శుభం జరుగగల సావకాశంఉంది. ఈవారంయొక్క ఆద్యంత భాగాలలో మాత్రం మీరు మీ కార్యాలయంలోనూ, యింటివద్దనూ, శ్రమించి పనిచేయవలసినఅవసరంకలుగవచ్చు. కాని శ్రమకు తగిన సత్ఫలితం కలుగుతుందనే విశ్వాసం మీ మనస్సులో పాదుకొని ఉండడంవల్ల మీ మనశ్శాంతి కేమీ భంగం కలుగదు.

కుంభం

(ధనిష్ఠ 3,4, శతభిషం పూర్వా భాద్ర 1 2, 3)

వారాంతంలో మీరు విహారయాత్రగా ఏ ప్రదేశానికైనా మీ బంధుమిత్రులతో కలసి వెళ్ళగల సూచనలున్నాయి. వారమధ్యభాగంలో కొన్ని విషయాలలో మీకుటుంబసమందలి వ్యక్తులతో భేదాభిప్రాయం రావటంవల్ల వాగ్వివాదం జరుగవచ్చు. అయినా అంతిమాన్యాన సామరస్యంఏర్పడి మీకుటుంబ వాతావరణం మీకు ఆనందదాయకంగానే తయారు కాగలుగుతుంది. మీ ఆర్థిక పరిస్థితి యీ వారంలో బాగా బాగుండని చెప్పుకొనగల వీలుండదు. ఏవో కొన్ని ముఖ్యావసరాలకోసం మీరి వారంలో మీ పరిచయస్తులనుండి చేబదులుగా డబ్బు తీసుకొనవలసిన అవసరం కలుగవచ్చు. మీ వృత్తి, వ్యాపార, ఉద్యోగాలు యథాతథంగా పురోగమిస్తూనే ఉంటాయి. స్పెక్యులేషన్ లో సామాన్య విజయం మాత్రమే లభిస్తుంది ఏది ఎలాఉన్నా ఈ వారంలో ని ఎక్కువ భాగం మీకు ఆనందోత్సాహాలను అందించగలుగుతుంది. వారాంతంలో మీరు తలపెట్టిన కార్యక్రమం విజయవంతం కాగలదనేదృఢంగా చెప్పవచ్చును. వార మధ్యంలో అనారోగ్యంవల్ల కొంతదిగా బాధపడవలసియుండవచ్చుపొర్యమైనంత వరకూ మీరే విషయంలోనూ, ఎవ్వరితోనూ, తగాదాలకుదిగకుండా జాగ్రత్త పడితే అవసరమే అవుతుంది.

మీనం

(పూర్వాభాద్ర 4 ఉత్తరాభాద్ర. రేవతి)

మీరు యింతకాలమూచేస్తున్న ప్రయత్నాలకు సత్ఫలితాలు ఈ వారపు మధ్యభాగంలో సమకూడగలవు మీ రీ వారంలో ఉన్నత స్థాయిగల వ్యక్తులతో కలసిమెలసి తిరుగుతూ మీస్థాయిగూడా ఉన్నతంచేసుకొనగలుగుతారు. మీరుమీకు సంబంధించిన అనేక రంగాలలో వర్షంలో ముఖాభివృద్ధిని సాధించగలగటంచేత మీ యంతట మీరు ఎంతో గర్వితులు కాగలగటము. ప్రజాబాహుళ్యం నుండి అనేక విధాల మెప్పులను పొందగలగటమూ జరుగగలవు. మీ ఆర్థిక పరిస్థితి మీకెంతో సంతృప్తినీయ గలదిగా ఉంటుందనటంలో సందేహంలేదు. అనేక రీతులుగా మీరు ధన సంపాదనచేసి, దాంతో ఏ కొంతయినా మీ భవిష్యదవసరాలకోసం నిలువ చేసుకొనగలగటం ఈ వారంలో గమనించతగ్గ విషయం. మీ వృత్తి వ్యాపార, ఉద్యోగాలు త్వరితగతిని పురోగమిస్తుంటాయనటంలో ఏ మాత్రమూ సందేహంలేదు. వారాద్యంతాలలో మీ కుటుంబములో వ్యక్తుల ఆరోగ్యంలో కొంతదిగా లోపం కలుగవచ్చు. కాని దానివల్ల మీరుకాళ్ళాంతేనే మాత్రమూ భంగం కలుగదు. స్పెక్యులేషన్ యీ వారంలో లాభదాయకమే అవుతుంది.

మీ ప్రశ్నకు జవాబు

1. పి. గోపాలరెడ్డి, బోయినపల్లి: సమ్మతంలేదు
2. యస్. యాదగిరిస్వామి సికిందరాబాదు సుమారు రెండు నెలలు
3. జి. సుదర్శన్ సికిందరాబాదు: ఈ సంవత్సరాంతంలోగా
4. యా. బసవదేవుడు, కొత్తగూడెం: 1966లో
5. ఆర్. మోహనరావుసికిందరాబాదు జూలైలో స్థిరపడును
6. బి. లక్ష్మీనారాయణ సికిందరాబాదు: 1966 నుండి మీవ్యాపారం లాభదాయకం కాగలదు.
7. డి. ప్రభాకరరావు హైదరాబాదు: 1968లో
8. మ. సీతావతి, విశాఖపట్నం: ఇంజనీరు కాగలరు.
9. ఎ. రాజన్న, అంబాల మ్యాకలు చదువు పూర్తియగును.
10. కె. హెచ్. ఆర్. రావు గుంటూరు సమ్మతంలేదు.
11. ఎస్. డి. దస్తగిర్, అంబాల: మీకు సమ్మతమైన స్నేహితులే ఉంటారు.
12. ఎ. శ్రీనివాస్, అంబాల: వచ్చే సంవత్సరం
13. ఎమ్. శ్రీనివాసరావు హామమకొండ: హ్యాపవుతారు
14. కె. రామేశ్వరరావు, నారాయణపురం: దొరకును
15. యూ. ఎస్. ప్రసాదరావు గద్వాల: మీ యిష్టానికి వ్యతిరేకంగా జరుగును
16. బి. నారాయణరావు గద్వాల: ఈ సంవత్సరమే జూలై. ఆగస్టులలో
17. సి. రాధాకృష్ణమూర్తి, రూలు మిట్ట పై చదువున్నది
18. సు. ఎ. భద్రయ్యగుప్త చౌప్పదండి: సుమారు వచ్చే రోజులు
19. కా. భాస్కర్, హైదరాబాదు సమ్మతంలేదు. వచ్చే సంవత్సరం నుండి అన్నీ అనుకూలించును.
20. టి. పద్మారావు, సికిందరాబాదు: ఈ నెలాఖరులోగా
21. డి. నరసింహారెడ్డి, హైదరాబాదు: బ్యాంకు ఉద్యోగము దొరుకును.
22. మూ. స్వరాజ్యము సికిందరాబాదు: వచ్చే వచ్చేసంవత్సరం
23. మూ. విశ్వనాథము, సికింద్రాబాదు: కాలేజి చదువు పూర్తియగును.
24. మూ. కాశీరత్నము, సికిందరాబాదు: వచ్చే సంవత్సరంనుండి
25. మూ. విజయకుమారి, సికిందరాబాదు: కాలేజిలో చేరిమానివేయుదురు.
26. పి. శ్రీరాములు, కోగిపేట: జూలైలో
27. జి. అంజనాదేవి, పాండ్ నగర్: 1966లో ఉద్యోగములో చేరగలరు
28. జ శకుంతల, మేడిచర్ల: శ్రావణ మాసంలో
29. కో. వెం. ల. శర్మ, గుంటూరు: జూలై ఆఖరులోగా రావచ్చును.
30. కె. ఎమ్. మగుణమూర్తి, పాండ్ నగర్ సంవత్సరాలకు
31. గోవర్ధన్, మహబూబ్ నగర్: అవుతారు.
32. కె. శంకరయ్య, అంబరీపేట: వచ్చే సంవత్సరం
33. కె. వి. రంగనాయకమ్మ, విజయవాడ ఇప్పటిలో మార్చుండక పోవచ్చును.
34. కె. శంకరయ్య, పరకాల: 1969లో
35. కె. ఎన్న కేశవులు, ఘటకేశ్వర్: అవుతారు.
36. జి. వెం. రామకృష్ణ కాకినాడ:

కూపను

పేరు	....	....	....	....
జనపనలము, సమయము. తేదీ	....	....	....	....
ప్రశ్న వ్రాయుచున్న	....	....	....	....
సమయము. తేదీ	....	....	....	....
ప్రస్తుతపు వృత్తి, మరియు	....	....	....	....
చిరునామా	....	....	....	....
ప్రశ్న	....	....	....	....

(మీ జాతక చక్రము ఉన్న యెడల దీనితో జతపరచండి)

"పశ్చాత్తాపం"

(శ్రీ కేతి తరువాయి)

తున్న తన స్నేహితులదగ్గర కూర్చొని. "ఓరేయ్, నువ్వేమన్నా డబ్బులు పట్టి ఆడబోతావా? ఏదో కాసం వెళ్ళబుచ్చుదామనికి. మమ్రాలికే అంత భయం ఎందుకురా?" వేణూకు లేని ధైర్యాన్ని అప్పు ఇచ్చారు.

మెల్లగా పేకాట నేర్చుకున్నాడు వేణూ రోజుకు రెండుమూడు పార్లు తమాషాగా ఆడేసి ఇంటికి వచ్చేస్తూ ఉండవచ్చు అనుకున్నాడు. కాని అతని సహాపాఠులు తక్కువవారు కాదు.

ఒకరోజు అన్నాడు కదా "ఎంతసేపూ ఊరికే ఆడుతుంటే బాగాలేదురా ఇంట రెస్టు తగ్గిపోతుంది. ఆటకు అర్థణా పెట్టుకుందాం. ఫారబోతే పోనీ"

ఇలా అణా అర్థణా అంటూ డబ్బులు పెటి ఆడటం మొదలైంది. క్రమక్రమంగా రూపాయల్లోనికి మారింది. పర్వతంలంటి పరీక్ష పైన పడుతూ ఉంటే అది కూడా లెక్కచేయకుండా పేకాటలతోనే కాలం వెళ్ళబుచ్చ సాగాడు వేణూ.

అసలు సాయంత్రం ఆరు గంటలకు కూర్చున్నవారు గుడ్డిలాంతరు మారెలయిపోయిమనకపడుతూంటే ఆ చీకటిలోనే ఆడుతుంటే తెల్లారిపోయేది. ఎన్నోపార్లు

దుష్టశక్తి అయస్కాంతం లాంటిది వేణూ పూర్తిగా లెక్కపోయాడు. అ ఖర్చుకు ఈ ఖర్చుకు అంటూ అమ్మావాన్నలను వేధించేవాడు ఒక్క కొడుకు గదా అని విసుగుపోకుండా ఇచ్చేవారు అమ్మావాన్నలు

ఎంత డబ్బును ఇంధనంగా పోస్తే మాత్రం ఎక్కడ చాలుతుంది. పేకాటరాక్షసికి. ఒకవాటిరాత్రి చేతిలో ఉన్న డబ్బునంతా పోగొట్టుకున్నా లేవడానికి మనస్సురాక తెల్లారేవరకు ఆడాడు వేణూ. ప్రతిపలంగా మూడువందలు అప్పులు పడింది.

ఇంటిలో తెలిస్తే అమ్మావాన్నలు ఊరుకుంటారా? ఏమిటి కర్తవ్యం?

అతని హృదయంలో నీలాతి నీచమైన తలపువుట్టింది.

తన ప్రాణానికి ప్రాణంగా చూచుకుంటున్న తన చెల్లెలు స్వర్ణ మెడలోని బంగారు గొలుసును అమ్మావాన్నలకు తెలీకుండా జాకేసి అప్పులు తీర్చాడు.

పరీక్షలు వచ్చాయి. ఏదో రాశాడు.

స్వర్ణ రెండేళ్ళ బిడ్డగా ఉన్నప్పుడు చేయించిన గొలుసు. అది ఎక్కడో జారి పడిపోయిందని అమ్మావాన్నలు నర్దుకున్నారు. దాన్ని గురించి దిగులు పడి కూర్చో లేదు. "పోతేపోతుంది ఇంక నెలరోజుల్లో పేరేగొలుసు చేసి వేస్తాం అని స్వర్ణను ఓదార్చటానికి ప్రయత్నించారు. కాని స్వర్ణ తన ప్రాణంలో ప్రాణంగా కనుపావుగా చూచుకుంటూ ఉండేది ఆ గొలుసును. దానిని ఒక్క క్షణమైనా మెడనించి తీసి అవతల పెట్టి ఎరగదు.

అది పోవడంతో స్వర్ణ పూర్తిగా బెంగపెట్టుకునింది. ప్రాణాన్ని పోగొట్టుకున్నట్టు రాత్రి పగలూ ఆ గొలుసే కలవరిస్తూ వేళకు అన్నం తినడం కూడా మానుకునింది. ఎంత ప్రయత్నించినా స్వర్ణ మనస్సులోని కలతను పోగొట్టలేకపోయారు. స్వర్ణ ఆరోగ్యం బాగా దెబ్బతినింది.

వేణూ మనస్సులో బాధ వాటికి కుంపటిలోని నిప్పుగారగుణుకుంటూ ఉన్నది. తన మూలంగా వేగదా స్వర్ణకు ఇంతటి పరిస్థితి ఏర్పడింది అని హృదయంలో తుణ తుణమూ కుమిలిపోయారు.

ఎన్నిమందులు ఇచ్చినా ఏమిచేసినా స్వర్ణ కోలుకోలేకపోయింది. ఇంటిని శోక సముద్రంలో ముంచివేసి మరోలోకానికి వెళ్ళిపోయింది.

వేణూ తల తిరిగింది! గుండె తూట్లు పడింది. అరోజే అతని పరిజ్ఞా పలికాలు కూడా వచ్చాయి అందులో తనసెంబరు ఉండదని అతనికి ముందుగానే తెలుసు.

అమ్మావాన్నలు వ్యక్తిగతం ఏడ్చి ఏడ్చి కన్నులు గట్టిపడ్డం కనుకున్నారు. వేణూకు ఏడ్వాలంటే కన్నీరు రాలేదు. గుండెను పిండి రక్తపునీరు కారాలని పించింది. లోలోపల పేలే కుళ్ళికుళ్ళి ఏడ్చాడు. తమచేసినపని ఇంత అనర్థాలకు దారితీస్తుందనుకోలేదతడు....

బిడ్డిపైన రైలువింత శబ్దంచేస్తూ పరుగెడుతూంది. వేణు శూన్యంలోంచి దృష్టిమరల్చి పెట్టెలో పలచూశాడు పేకాట అడుతూఆడుతూనే కునికిపాట్లు పడుతున్నారు.

తిరిగి అతని చూపులు ఆకాశం వైపు మరలినవి.

....వేణూకు సంబరాలతో దిక్కుతోచలేదు. ఒకవైపు స్వర్ణకోసం తల్లిదండ్రులు రాత్రింబవళ్ళు కలవరిస్తున్నారు తన హృదయాన్ని తన పాపఫలం చేయకూలాలతో గ్రుచ్చుతున్నది. తన పాపానికి ప్రాయశ్చిత్తం లేదు. లేనే లేదు.

ఆ పరిస్థితులలో వేణూకు పిచ్చిపట్టే అవకాశాలు ఏర్పడ్డాయి. అతనికి జీవితంపైన ఆశ చచ్చిపోలేదు. చచ్చిపొమంటేది ఏమీలేదని అతనికి బాగా తెలుసు. ఈ విశాల ప్రపంచంలోకి వెళ్ళిపోతే తన హృదయంలోని గాయాన్ని మాన్పించుకుని, గతాన్ని పూర్తిగా మరచిపోయి రెండవ జన్మ నత్తవచ్చు. బ్రతకవచ్చు!

అమ్మావాన్నలకు తెలీకుండా ఒక రాత్రి వేళారి అయ్యాడు వేణూ. అతనికి అభయమిచ్చి మద్రాసు చేర్చింది రైలు.

మొదట ఒక వర్కుషాపులో చేరి రోజుకు రూపాయి కూలీతోనే రెండు సంవత్సరాలలో మౌల్డర్ పని పూర్తిగా నేర్చుకున్నాడు. అతనికి యోగ్యతా పత్రం ఇచ్చింది ఆ వర్కుషాపు.

రెండొందల జీతానికి ఒక పెద్ద ఇంజనీరింగ్ వర్కుషాపులో అతనికి ఉద్యోగం కుదిరింది. శ్రద్ధతో, పట్టుదలతోనూ పని చేయడంవల్ల సంవత్సరం సంవత్సరానికి అతని జీతం పెరుగుతూనే వచ్చింది డబ్బు కొంచెం కూడబెట్టాక తానే ఒక చిన్న వర్కుషాపు ప్రారంభించాడు. అతనికి కాలం కలిసివచ్చింది. నానాటికీ సంపాదన హెచ్చుతూ రాసాగింది ఒక పెద్ద ధనవంతుడు అయిపోయాడు వేణూ.

అతని వయస్సు పాతికేళ్లు దాటనున్నది. ఇన్నిదినాలుగా అమ్మావాన్నలను మరచి పగుండెను రాయిచేసుకుని గడుపుకొన్నాడో అది ఒకరోజు ఉన్నట్టుండి కలతపడింది తల్లితండ్రులను చూడాలనే ఆశంతు అతని హృదయంలో నిండిపోయింది.

అమ్మావాన్నలు రూపాలు అతని కన్నులముందు లీలగా కన్పించినవి, అతని కన్నులు చెమ్మగిల్లినవి వాళ్ళను చూడకుండా ఇక ఒకరోజుకూడా వుండకలేడ